ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంపుటి - 02 సంచిక -264 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 29 జూలై 2025

# కలిసి నిర్మిద్దాం రండి

## సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు

- గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు
- సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ పోర్టుల్లో సహకరించండి
- సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన
- బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం





**అమరావతి,జులై 28ఆంధ్ర ప్రగతి** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం మిగతాది 2లో...

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,జులై 28ఆంధ్ర ప్రగతి**ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



# ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు


- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన
- ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందన్న కేంద్రం
- రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్న
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర జల్ శక్తి శాఖ

పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్ శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. మిగతాది 2లో...

# 'ఆపరేషన్ మహాదేవ్'..

## ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం

- ధృవీకరించిన ఆలిండియా రేడియో వెబ్‌సైట్
- నెల రోజుల నుంచి ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు
- పకడ్బందీ ప్రణాళికతో ముగ్గురిని మట్టుబెట్టిన భద్రతా బలగాలు





**శ్రీనగర్,జులై 28ఆంధ్ర ప్రగతి**జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. మిగతాది 2లో...

# రాష్ట్రపతిని కలుద్దాం

## బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం మీద ఒత్తిడి పెంచుదాం..


- మీడియాతో మంత్రులు పొన్నం, వాకిటి, కొండా సురేఖ
- ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి తరలి రావాలని పిలుపు




**హైదరాబాద్, జులై 28ఆంధ్ర ప్రగతి** : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణను ఖరారు చేసింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చేపట్టాల్సిన కార్యాచరణకు ఆమోదం తెలిపింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆగస్టు ఐదో తేదీన పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది.

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

- టీచర్లకు అంకితం ఇచ్చిన మంత్రి నారా లోకేశ్
- 53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్
- విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో కలిపి మొత్తం 1.5 కోట్ల మంది హాజరు
- గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్



# రాయలసీమ రతనాల సీమ గా చేయడమే బిజెపి లక్ష్యం.

...కృష్ణా,గోదావరి మిగల జలాల సమస్య పరిష్కారం చేస్తాం.

...తెలంగాణ బి.అర్.ఎస్.నాయకులు ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి ప్రయతిస్తున్నారు.

...రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.

-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్.



# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు



ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# రాష్ట్రపతిని కలుద్దాం

రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఆగస్టు ఏడో తేదీన ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు ముఖ్యమంత్రి సహా లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత, రాజ్యసభ పక్షనేత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. నాలుగున్నర గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చర్చించారు.అనంతరం మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. "రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుటుంబాలవారీగా సర్వే చేశాం. సర్వే నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలింపజేశాం. ఏడాదిలోపులోనే క్యాబినెట్ కూడా దానిని ఆమోదించింది. ఆ తర్వాత మార్చిలో.. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను అన్ని పార్టీల సహకారంతో శాసనసభలో ఆమోదించాం. వాటిని మార్చి 22న గవర్నర్ ఆమోదం కోసం పంపాం. మార్చి 30న గవర్నర్ వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అదే సమయంలో, పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ ఈనెల 10న ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 14న గవర్నర్‌కు పంపించాం. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపినందున.. ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాం. దీనిని కూడా ఆయన రాష్ట్రపతికి పంపించినట్లు మాకు సమాచారముంది. తప్పకుండా సానుకూల నిర్ణయం వస్తుందని వేచి చూస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ వివరించారు. అందుకే మూడు రోజులపాటు ఢిల్లీలో ఉండి, రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్‌లో నిర్ణయించామని తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, పార్టీకి చెందిన 100 మంది ఎంపీలం రాష్ట్రపతిని కలవాలనుకుంటున్నామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులందరం ఢిల్లీకి వెళుతున్నామని, బీసీ మేధావులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. 42% రిజర్వేషన్లు ఆశించే ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

# కలిసి నిర్మిద్దాం రండి

అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# 'ఆపరేషన్ మహాదేవ్'..

ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

## ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు

సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసినట్లు పార్లమెంటుకు తెలిపింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# రాయలసీమను రతనాల సీమ చేయడమే బిజెపి లక్ష్యం..!



...కృష్ణా,గోదావరి మిగల జలాల సమస్య పరిష్కారం చేస్తాం.

...తెలంగాణా బి.అర్.ఎస్.నాయకులు ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి ప్రయతిస్తున్నారు.

...రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**

రాయలసీమ రతనాల సీమగా చేయడమే బిజెపి లక్ష్యమని,నీటి సమస్యలు పరిష్కరించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం సౌజన్య కన్వెన్షన్ హాల్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమను రతనాల సీమగా చేయడమే బిజెపి పార్టీ లక్షం అన్నారు.రాయలసీమ నీటి సమస్యను పరిష్కరించి రాయలసీమ ను సస్యశ్యామలం చేస్తామన్నారు. కృష్ణా,గోదావరి మిగులజలాల సమస్య బిజెపి పరిష్కారం చేస్తుందన్నారు. ట్రిబ్యునల్, నికరజలాలు,అభ్యంతరాలు,నీటి హక్కులను ఎవరికి ఇబ్బందులు కలగకుండా బిజెపి పార్టీ చూస్తోందన్నారు.తెలంగాణా ప్రాంతంలో బి.అర్.ఎస్ పార్టీ నాయకులు నీటి సమస్యలను ప్రాంతీయ వేగంగా మలచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రాయలసీమ ప్రాజెక్టులు,మిగల జలాల ప్రతిపాదన తెచ్చేవిదంగా బిజెపి కృషి చేస్తుందని అన్నారు.రాయలసీమ సస్యశమలమైన ప్రాంతంగా అభివర్ణించారు.తెల్ల దొరలను గడ,గడ లాగించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సాహసాలు చేసిన గడ్డ అని కొనియాడారు.బ్రిటిష్ పాలకుల చేతి ఉరికంభానికి 9 నెలలు వేలాడదీసిన చరిత్ర రాయలసీమ అన్నారు.దేశ వ్యాప్తంగా హైందవ,హిందూ సంప్రదాయం స్వరాజ్యం కోసం ఛత్రపతి శివాజీ భవాని మాత అనుగ్రహం కోసం తపసూచేసిన శ్రీశైలం లో అమ్మవారు అనుగ్రహించి శివాజీకి స్ఫూర్తి ఇస్తూ ఖడ్గం బహుకరించారు చరిత్ర చెపుతుందని అన్నారు.అలాంటి చరిత్ర కల్గిన రాయలసీమలోని నంద్యాల కు మరో ప్రత్యేకత ఉందని రాష్ట్ర పతి,దేశ ప్రధానులను చేసిన ఘనత ఉందన్నారు.రాయలసీమ నీటి సమస్యలు ,ప్రాజెక్టులు,మిగల జలాల సమస్యలు పరిష్కారం పార్టీ కృషిచేస్తుందని అన్నారు.దేశం అదృష్ట కాలం నడుస్తోందన్నారు.ప్రపంచం అంతా ప్రపంచనాయకుల కంటే ఆదరణ కల్గిన నాయకుడు ప్రధాని మోదీ అన్నారు.మోదీ సుపరిపాలనతో ఆర్థిక వృద్ధి నాల్గవ శాతం నుంచి మూడవ శాతానికి వచ్చే విధంగా బిజెపి ప్రభుత్వం చూస్తోందన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎందరో త్యాగమూర్తుల బలిదానాలు,జైళ్లకు వెళ్లి పోరాటాలు చేసి బిజెపి పార్టీలో ఉన్న సామాన్య మైన కార్యకర్తలు అటల్ బీహార్ వాజ్ పాయ్,నరేంద్ర మోదీ ప్రధానులు అయ్యారన్నారు.క్రమశిక్షణ,కార్యకర్తల బలంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రులు, తదితర పదవులు



వచ్చాయన్నారు.బిజెపి పార్టీలో ప్రతి మూడేళ్లకు రాష్ట్ర అధ్యక్షులు ఇతర కమిటీలు ఎన్నికలు జరగడం బిజెపి కి దక్కుతుందన్నారు. సాధారణమైన కార్యకర్తగా ఉన్న నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి లభించిందన్నారు. రాయలసీమ ప్రత్యేకత ఏమంటే విభజన లో భాగంగా కర్నూలు డిక్లరేషన్ ప్రకారం హై కోర్ట్ అంటే బెంచ్ తో పాటు ట్రిమేన్ జడ్జి,స్టీల్ ప్లాంట్,ఫ్యాక్టరీలు,ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.నూతన విధానం ద్వారా స్క్రబ్ నుంచి స్టీలు తయారు చేసే ఆలోచన చేస్తుందన్నారు. బిజెపి 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి చెందిందన్నారు.కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మరుగుదొడ్లు,రోడ్లు,కాల్వలు,విధి దీపాలు,ఉచిత రేషన్,ఉచిత గ్యాస్,బ్యాంక్ అకౌంట్స్,సోలార్,57 లక్షల ఇళ్లు మంజూరు, రహదారులు, ఎల్ఈడీ లిట్,రైతు భరోసా, అంగం వాడి,సచివాలయలు,14,15 ఫైనాన్స్ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టినట్టు చూపించారన్నారు. రామ మందిరం 500 ఏళ్ళ కళ సాకరమైందన్నారు.పాకిస్తాన్,చైనా కబడ్డర్ అంటూ సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో ముష్కరులను అంతం చేసిన విషయాన్ని గుర్తుచేశారు.భారత అణ్వాయుధాల్లో బ్రహ్మోస్ పోషించిన పాత్రకు అన్ని దేశాలు బ్రహ్మో కొనుగోలుకు 30 వేల కోట్లు ఆర్డర్లు వచ్చాయన్నారు.విదేశాల్లో ఉన్న భారతీయులు గర్వంగా చెప్పుకుంటున్నారు మేము భారతీయులమని చెప్పడానికి కరణం ప్రధాని మోదీ అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి నంబర్ వన్ స్తనానికి చేరుకోవడానికి ప్రతి కార్య కర్త సైనికుడిలా పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల బలోపేతమే బిజెపి ధ్యేయం అన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

మంగళవారం 29 జూలై 2025

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా నాగుల చవితి వేడుకలు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:** నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ కరెస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత శ్రావణ శుక్ల చవితి నాడు విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలసి నాగులచవితి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ ప్రకృతికి జీవికి మధ్య మనకు ఎంతో అవినాభావ సంబంధం కనిపిస్తుందని మనం నిశితంగా పరిశీలించగలిగితే ప్రకృతి నుండి మానవుడు తనకు కావలసింది పొందుతూ తిరిగి ఆ ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యతను కూడా నాటి ఆటవిక స్థాయి నుండి నేటి నాగరిక సమాజం వరకు ప్రకృతిని దైవ స్వరూపంగా మానవులు భావించి సంరక్షించుకుంటూ ఉన్నంతకాలం సమస్త మానవకోటికి మరియు జీవకోటి మనుగడకు ముప్పు మాత్రం వాటిల్లదు. ఆ ప్రకృతిని మానవుడు చేజేతులారా కనుక నాశనం చేసుకుంటే ఇటు మానవకోటికి అటు జీవకోటికి తప్పక వినాశనానికి దారి తీస్తుందను భావంతో నేడు ప్రకృతి పర్యావరణ రక్షణ అంటూ కార్యక్రమాలు చేపడుతోంది నేటి సమాజం.చెట్టును, పుట్టను, రాయిని, రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణకోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తున్నారు. అదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత. అందులో భాగంగానే పామును కూడా నాగరాజుగా నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు.ఈ పాములు భూమి అంతర్భాగంలో నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలిచేవారు ఇవి పంటలను నాశనం చేసే క్రిమి కీటకాదులను తింటూ పరోక్షంగా రైతుకు నష్టం కలగకుండా చేస్తాయంట ఆలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. మన కంటికి కనబడే విష నాగుపాము కంటే మానవ శరీరం అనే పుట్టలో నిద్రిస్తున్న నాగుపాము మరింత ప్రమాదకరమని ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటిని నవరంధ్రాలు అంటూ ఉంటారు. అందు కుండలిని శక్తి మూలాధార చక్రంలో పాము ఆకారము వలనే ఉంటుందని యోగ శాస్త్రం చెబుతుంది. జ్యోతిష్య పరంగా చూస్తే కుజ రాహు దోషాలు ఉన్నవారు ఈ పూజలు చేయించుకున్నట్లయితే దోషాలు తొలగిపోతాయని ప్రజల నమ్మకం.విద్యార్థులలో సంస్కృతి సాంప్రదాయాలను పండుగలను, భక్తి భావాలను పెంపొందింప చేస్తూ, విద్యార్థులకు ఇచ్చేటువంటి జ్ఞాన సంపద ఇదేనని పేర్కొనడం జరిగింది.

# ప్రకృతి పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.

## సీఈఓ సెట్కూరు వేణుగోపాల్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 27:**
యువజన సర్వీసుల శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, బైర్లూటి లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో సీఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ పర్యావరణ, ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విశ్వంలో జీవరాశుల మనుగడకు మూలాధారం అయిన గాలి, నేల,నీరు, నింగి, నిప్పు, అనే పంచభూతాలను ప్రకృతే ఈ విశ్వానికి అందించిందని. ప్రకృతి వాతావరణ పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం అని తెలిపారు.ప్రకృతి రక్షణలో పౌరసమాజం తమ వంతు పాత్ర పోషించాలని, ప్రకృతి రక్షణే మానవాళి రక్షణ అన్నది ఒక నినాదం కాకుండా ప్రజల జీవన విధానం కావాలని భావితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని బహుమతిగా ఇద్దాం అని పిలుపునిచ్చారు.పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రంగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు మానవుని స్వార్థపరత్వం తో ప్రకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం అని, ప్రకృతి మీద ఆధిపత్యం సాదిస్తున్నానే మాయలో పడి మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అన్న వాస్తవాన్ని మరిచిపోవడం వల్ల మానవ జాతి అనేక విపత్తులు ఎదుర్కోవడం గమనార్హం అని మానవుడు చేసే తప్పిదాలు భవిష్యత్ తరాలకు శాపంగా మారకూడదని తెలిపారు.వ్యవసాయ రంగములో హరిత విప్లవం పేరున విచ్చల విడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహరక మందుల వాడకం వల్ల పంట దిగుబడి పెరిగింది కాని గాలి, నీరు, నేల కలుషితమైనాయని పలు అధ్యయనాలు వెల్లడించాయని, ఈ క్రిమిసంహారక మందులు రోగ కారకాలు అవుతూ ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమించాయని వీటికి తోడు అడవుల నరికివేత, సహజ వనరుల విధ్వంసం, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయని విద్యార్థులకు వివరించారు.విచక్షణా రహితంగా అటవీ సంపదలు ధ్వంసం చేయడం వల్ల 33 శాతం వుండాల్సిన అడవులు నేడు దేశములో 21 శాతానికి మించి లేవని సగటున రోజుకు 333 ఎకరాల అటవీ భూమి అదృశ్యమై పోతున్నట్లు సర్వేలు చెబుతున్నాయని, గాలి కాలుష్యం వల్ల ప్రతి యేటా 70 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తన నివేదికలో వెల్లడించిందని తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని. ప్లాస్టిక్ బ్యాగుల స్థానములో జనుపనార సంచులు పేపరు బ్యాగులు వాడాలని పర్యావరణ ప్రకృతి పరిరక్షణకు '3ఆర్' రెడ్యూస్ (తగ్గించడం) తిరిగి వాడటం (రీయూజ్) పునరుద్ధరణ (రీసైక్లింగ్) వంటి పద్ధతులు మనిషి జీవితములో బాగం కావాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ జరగబోయే సదస్సును జయప్రదం చేయండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ భగత్ సింగ్ గ్రంథాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు, ప్రజాసంఘాల నాయకులు క్రిస్టియన్ జేఏసీ ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ మన్యం జానయ్య, జమాతే ఇస్లామిక్ హింద్ కన్వీనర్ సమ్మద్, ముస్లిం జేఏసీ నాయకులు ఆబు లైజ్, రిపబ్లిక్ ఆన్ ఇండియా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ లింగస్వామి, వెల్ఫేర్ పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అన్సర్ భాషా, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదానితో కుమ్మక్కయి బిగించే స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని ఈ యొక్క స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రజల మెడలకు ఊరితాళ్లుగా మారుతాయని, స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ఇంకా ఏ ఏ ఇబ్బందులు ప్రజలు పడతారో, ఈ యొక్క స్మార్ట్ మీటర్ల సమస్యలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే మంగళవారం నాడు జరగబోయే సదస్సుకు ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు, అడ్రస్ శ్రీనివాస సెంటర్ రామకృష్ణ డిగ్రీ కాలేజీ దగ్గర వివేకానంద ఆడిటోరియంలో ఈ యొక్క సదస్సు జరుగుతుందని తెలిపారు, ఈ యొక్క సదస్సుకు ముఖ్య అతిథిగా పట్టణ పౌరుల ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబురావు హాజరవుతారని వారు తెలిపారు.ముఖ్యంగా దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగించుకోవడంలేదని మన యొక్క ఆంధ్రప్రదేశ్ లోనే స్మార్ట్ మీటర్ల బిగింపు కొనసాగుతుందని వారు తెలిపారు.దేశంలో స్మార్ట్ మీటర్లను అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయని కానీ మన రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాత్రమే స్మార్ట్ మీటర్ల బిగింపును సపోర్టు చేస్తూ,స్మార్ట్ మీటర్ల బిగింపును వేగవంతం చేసిందని వారు అన్నారు,ఇదే తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పి అదే విధంగా చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్ బాబు అయితే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి నేనున్నాను మీకు అండగా అంటూ గొప్పలు చెప్పినా తండ్రి కొడుకులు ఇప్పుడు నోరు ఎందుకు ఎత్తడం లేదని వారు ప్రశ్నించారు.అంటే కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి అధికారంలోకి రావడానికి మాత్రమే ఆ రోజు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాట చెప్పిందని వారు అన్నారు.ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లను అలాగే పెంచిన విద్యుత్ ఛార్జీలను పూర్తిగా రద్దుచేసి ఆరోజు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.స్మార్ట్ మీట్లను వ్యతిరేకిస్తూ జరగబోయే సదస్సును ప్రజలందరూ జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం కు రావాలని

## ప్రధాని మోదిని కోరిన ఎంపీ బైరెడ్డి శబరి.


భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీనీ శ్రీశైలం రావాలని ఆహ్వానిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి లు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 28:**
భూకైలాసంగా విరాజిల్లుతూ అష్టా దశశక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం శ్రీశైలం రావాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తన భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డితో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనీ మర్యాద పూర్వకంగా కలిచామని, పవిత్రమైన, ఎంతో విశిష్టమైన శ్రీశైలం పుణ్య క్షేత్రాన్ని సందర్శించమని హృదయ పూర్వకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీనీ ఆహ్వానించడం జరిగిందని, ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించడం ఒక గౌరవంగా భావిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన భాధితుల వినతులు త్వరగా పరిష్కరించాలి.

## -కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 28:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన బాధితుల వినతులకు అన్ని శాఖల అధికారులు వారి సంబందిత శాఖల ద్వారా త్వరగా పరిష్కారం చూపాలని, అప్పుడే బాధితులకు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వినతి పత్రం అందించారు. ఇటీవల జరిగిన ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొందరు అర్హులకు న్యాయం జరగలేదని, కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో భూమి సమస్య పరిష్కారం చూపేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి కోరారు. కొందరు ఎం ఆర్ ఓ ల తప్పిదం వల్ల సమస్య పెరిగి మంచి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను బైరెడ్డి రాజశేఖరరెడ్డి కోరారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు జాప్ వినతి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 28:**
దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాప్ విన్నవించింది. సోమవారం నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన మాధవ్ కు జాప్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బి. దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రైల్వే రాయితీని పునరుద్ధరించాలని కోరారు. అలాగే 60 ఏళ్లు పైబడిన సీనియర్ జర్నలిస్టులందరికీ మిగతా రాష్ట్రాలు మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ద్వారా పదివేల రూపాయల పెన్షన్ ఇప్పించాలని కోరారు. కరోనా బారిన బడి మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రవేటు పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీని కల్పించాలని, అక్రిడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ వారి సొంత ప్రాంతంలో ఉచితంగా ఇళ్ల స్థలాలు లేదా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, జిఎస్టి తో సంబంధం లేకుండా చిన్న పత్రికలకు ఎంపానల్ మెంట్ చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పలువు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రామలింగారెడ్డి మహిళా కళాశాల నందు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించిన శక్తి టీం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 28:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శక్తి టీం మరియు ఉమెన్స్ సేఫ్టీ నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పి అడ్మిన్ సూచనల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామలింగారెడ్డి మహిళా కళాశాల నందు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి టీం బృందం మరియు ఎన్సిసి విభాగానికి చెందిన మహిళలతో సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ.. అమ్మాయిలు, మహిళలు తమ భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే, మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి స్వీయ రక్షణ పద్ధతులను తెలుసుకోవడం చాలా ముఖ్యం.మనకు ఎలాంటి ఆపద జరగదనే సానుకూల ఆలోచన మంచిదే. ప్రతి ఒక్కరు ఆపత్కాలాన్ని ఎదుర్కుంటారని కాదు. కానీ ఆనుకోకుండా వచ్చిన ఆపదని ఎదుర్కోడానికి మాత్రం ప్రతి అమ్మాయి సిద్ధంగా ఉండాలి. మీమీద ఎలాంటి దాడి జరిగాన ఎదుర్కోగలగాలి. అలాంటి సమయంలో మిమ్మల్ని కాపాడే ఈ ఆత్మరక్షణ పద్ధతుల గురించి తెలుసుకొని సాధన చేయడం ద్వారా ఇవి మీ ప్రాణాలను కాపాడడంతో పాటే ఆపత్కాలం నుంచి రక్షిస్తాయని తెలియజేశారు.

# పెను ప్రమాదం – ప్రాణాపాయం

## కూలేందుకు సిద్ధంగా.ఉన్న మొండి గోడల పట్ల గ్రామ పంచాయతీ స్పందించాలి.




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జూలై 28:** నిత్యం రాకపోకలతో అధిక జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతంలో పాత ఇంటి గోడలు పెను ప్రమాదంగా దర్శనం ఇస్తున్నాయి.ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్తితి నెలకొన్నది.జనాల మిద కూలితే ప్రాణాలు పోవడం ఖాయం అని భయాందోళన చెందుతున్నారు.శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం సంభవించి ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

శిరివెళ్ళ మేజర్ గ్రామ పంచాయతీ లోని రుద్రవరం వెళ్లే టర్నింగ్ పాయింట్ వద్ద పురాతన మొండి గోడలు మృత్యు దేవతలా దర్శనం ఇస్తున్నాయని జనలా మీద మొండి గోడలు పడకముందే గ్రామ పంచాయతీ అధికారులు కూల్చాలని గ్రామస్తులు పేర్కొన్నారు.. నిర్మాణ కాలపరిమితి మించిపోయి కాలం చెల్లిన అనేఖ కట్టడాలను ప్రభుత్వం కూల్చి వేసి ప్రత్యాన్యాయంగా నూతన నిర్మాణాలు చేపడుతుంటే శిరివెళ్ళ మేజర్ పంచాయతీ గ్రామంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# జన్మభూమి ఋణం తీర్చుకుంటున్న డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి.

## కలుగట్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం కలుగట్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరంకు విశేషస్పందన లభించింది. నంద్యాల శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి గత 40 ఏళ్లుగా సొంత గ్రామం కలుగట్ల గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో జన్మభూమి ఋణం తీర్చుకుంటున్నారు. గత 40 ఏళ్లుగా కలుగట్ల గ్రామంలోని డిగ్రీ, పీజీ విద్యార్థుల తన విద్యాసంస్థలో ఉచిత విద్య అందిస్తున్నారు. తమ సొంత గ్రామమైన కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామంలో ఉచితంగా కంటి, మధుమేహం, బిపి వంటి రోగాల నివారణ కోసం ప్రఖ్యాత డాక్టర్ లను తీసుకొని వచ్చి



శిబిరం నిర్వహించారు. ఈ మూడు రోగాలతో ఎంతో మంది బాధ పడుతున్నారని, ప్రభుత్వ, ప్రవైట్ ఆసుపత్రులకు వెళ్లి చెక్ చేసుకోలేని వారికోసం ఉచిత శిబిరం ఏర్పాటు చేశారు.మాటలలో చెప్పలేని సహాయం డాక్టర్ జి. రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సతీమణి విజయ కుమారి, కొడుకు, కోడలు హేమంత్ రెడ్డి, ప్రగతి రెడ్డిలు చేస్తున్నారు. నడవలేని రోగులను వారే స్వయంగా డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించారు. డాక్టర్లకు వైద్య శిబిరంలో సహాయకులు అవధూత శ్రీకాశిరెడ్డి నాయన భక్త బృందం రోగులకు సేవలు అందించారు. గ్రామ పెద్దలు నాగార్జునరెడ్డి తదితరులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు, అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన భక్త బృందంకు చేతులు ఎత్తి నమస్కారం చేస్తున్నామన్నారు.

# కుందూ నది పై నూతన బ్రిడ్జి పూర్తి చేయలేక చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
నంద్యాల జిల్లా కుందూ నది వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు ఎనిమిదేళ్ళుగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు పూర్తి కాకపోవడం బాధాకరమని ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కమిటీ ఖండించింది. సోమవారం రోజు ఎస్ డి పి ఐ నేతల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కుందూ నది నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిపి 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తి చేయకపోవడం అన్యాయమని, ఇది ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వర్షాకాలంలో ప్రజల ప్రాణాలతో ఆటలాడాల్సి వస్తోందని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రాణాపాయ స్థితిలో బ్రిడ్జి దాటి వెళ్లాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా గత ఆరు నెలలలోనే పద్మావతి నగర్ నుండి ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తి చేసిన ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి తమ పాత ప్రభుత్వమే మొదలెట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం



బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని, నిర్మాణం పూర్తి చేయడం చేతకాకపోతే వెంటనే పాత బ్రిడ్జి పై రాకపోకలను నిషేధించి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను కోరారు. ఎస్ డి పి ఐ అసెంబ్లీ అధ్యక్షులు వి హనీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామన్న ఈ టిడిపి నాయకులు సంవత్సరం పూర్తయినా కూడా ఇప్పటివరకు ఒక ఇటుక కూడా అక్కడ పెట్టలేకపోయారని ఇది వారి చేతకానితనానికి ఒక ఉదాహరణ అని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ,లేకపోతే బహుళ పరమాణి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు మాజీద్ ఖాన్, ఈశ్వర్ రెడ్డి,హబీబుల్లా, సనావుల్లా, వాహిద్, అజరుద్దీన్,అత్తర్ హుస్సేన్,అబ్దుల్ జలీల్,సుల్తాన్, జమాల్ బాషా, రిజ్వానాలం ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలలను సీజ్ చేయాలి.

### డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి యువజన సంఘాలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 28:** నంద్యాల పట్టణం శివారులో బండి ఆత్మకూరు వెళ్ళు మార్గంలో ఉన్న ప్రభాత్ జూనియర్ కళాశాల ఎటువంటి అనుమతులు లేకుండా షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మరియు ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లేకుండా ఒకే క్యాంపస్ లో రెండు కళాశాలలు మరియు డిఫెన్స్ అకాడమీ మరియు హాస్టల్ కు పర్మిషన్ లేకున్నా యాజమాన్యం నిర్వహిస్తున్నారని విద్యార్థుల వద్ద నుంచి లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత లేని భోజనం పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారని నంద్యాల జిల్లా డిఐఈఓ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్, టిఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజు, ఎన్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగ సారి సుంకన్న ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రభాత్ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్–టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (%SMC%) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది ఈ అతిపెద్ద పేరెంట్–టీచర్ మీటింగులో భాగమయ్యారు.జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మెగా పీటీఎంని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు.

# శోభాయమానంగా బిజెపి శోభాయాత్ర.!

...వేలాది మందిగా నాయకులు,కార్యకర్తల మధ్య శోభా యాత్ర.

...ఒంటెలు,అశ్వాలు,సి రాముడు,హరిదాసు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

...భారత మాతకు జై...నరేంద్ర మోదీ నాయకత్వం వేదికల్లో అంటూ నినాదాలు.

...కాషాయమయమైన పద్మావతి నగర్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
నవ నందుల కోటకు నిలయమైన నంద్యాల కాషాయ మయం అయింది.నంద్యాలలో బిజెపి కార్యకర్తలు,నాయకులు ఇంత మంది ఉన్నారా అని ఔరా అనిపించారు. క్రమశిక్షణ,పట్టుదలకు మారుపేరైన బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు సత్తా చాటుకున్నారు. బిజెపి జోష్ నంద్యాలలో చూస్తుంటే గతంలో దేశ ప్రదానులను అందించిన సమయంలో ప్రపంచదేశాలు,దేశంలో అన్ని ప్రాంతాల ప్రజలు నంద్యాల గురించి చర్చించుకునే విధంగా రికార్డు సృష్టించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లోని నంద్యాలలో జరిగిన శోభా యాత్ర సైతం అలాంటి రికార్డు సృష్టించడం అతిశయోక్తి లేదనిపించే రీతిలో సాగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ ఎన్నికైన తర్వాత స్థానిక సంస్థల్లో బూతు స్థాయి కార్యకర్త నుంచి పై స్థాయి కార్యకర్తలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా నంద్యాలకు చేరుకున్నారు.అనతి కాలంలోనే సాధారణ కార్యకర్తగా బిజెపి పార్టీలో చేరి అంచెలంచెలుగా బిజెపి జిల్లా అధ్యక్షులు అయిన అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శోభా యాత్రకు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ రాకతో కార్యకర్తల్లో ఊపునిచ్చింది.ఈ నేపధ్యంలో పద్మావతి నగర్ నుంచి శోభా యాత్ర ను అతిరధ బిజెపి నాయకులతో మొదలైంది.జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నుంచి భారీగా నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.నాగుల చవితి పండుగనా, బిజెపి కార్యకర్తల పండుగనా అన్న రీతిలో కొనసాగింది.ర్యాలీ ప్రారంభంలో భారత మాతకు జై,జై శ్రీరామ్,దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వేదికల్లో అనే నినాదాలు మారుమ్రోగయి.శోభా యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.కార్యకర్తల్లో జోష్ నింపేందుకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ డప్పు కొట్టి జోష్ నింపారు.వారి ముందు ఒంటెలపై



,అశ్వాలు( గుర్రాలు) పై స్వారీ చేస్తూ ,శ్రీరాముని వేషధారణలు,హరిదాసులు కీర్తనలు,సి రాముడు వేష ధారణలత్ టపాసుల మోతలు,డప్పు ,విద్యల మధ్య చెక్క భజనలు,కోలాటాలు,జన పాస్ గీతలతో సాగుతూ కాసేపు కొబ్బరి బొండం సేవించి ముందుకుసాగారు.భారీ బందోబస్తు మధ్య మున్సిపల్ కార్యాలయం మీదుగా దాదాపు గంట పాటు పెద్ద సంఖ్యలో శోభా యాత్ర సాగింది.కార్యకర్తలు జోష్ మధ్య సౌజన్య కన్వెన్షన్ వద్దకు చేరుకుంది.జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

## అభిరుచి మధు సారధ్యంలో

# నంద్యాలలో బిజెపి అభివృద్ధి.

**...కార్యకర్త గుండె చప్పుడు వినే అధ్యక్షులు పి.వి. ఎన్ .మాధవ్ దొరికారు.**

**కార్య కర్తకు భరోసా ఇచ్చే నాయకుడు మాధవ్.-ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:** ప్రపంచదేశాలు,దేశంలో నే కాకుండా నంద్యాలలో సైతం బిజెపి పై నమ్మకం వచ్చిందని సాక్షాత్తు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కార్యకర్తలకు బలం చేకూరే విధంగా ప్రసంగించారు.నంద్యాల పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అధ్యర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎం.మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాలు,దేశంతో పాటు నంద్యాలలో సైతం బిజెపి అంటే అందరికీ నమ్మకం వచ్చిందన్నారు.కార్యకర్తగా ఉన్న అభిరుచి మధు పార్టీకి కట్టుబడి ప్రతివిధి విధానాలు తూచా తప్పకుండా పాటిస్తూ కార్యకర్తలను బలోపేతం చేస్తూ జిల్లా అధ్యక్షస్తాయికి ఎదిగారన్నారు.జిల్లా అధ్యక్షుడిగా అయిన కొన్ని నెలల్లోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ ఎన్నుకోవడం మన అదృష్టమన్నారు.ఎన్నో ఏళ్ళ తర్వాత కార్యకర్తలు అందరూ ఒకచోట చేరి భారత మాతకు జై అనే నినాదాలు సంతృప్తినిచ్చాయన్నారు.నేను ఉన్నాను అంటూ కార్యకర్త గుండె చప్పుడు వినే అధ్యక్షులు దొరికారన్నారు.ప్రతి కార్యకర్తలు భరోసా కల్పించే నాయకుడిని అధిష్టానం నిర్ణయించడం మన అదృష్టం అన్నారు.అధ్యక్షులుగా ఎన్నికై రాయలసీమ లో తొలి గడప కడపలో పెట్టీ రెండవ అడుగు నంద్యాలలో పెట్టడం మన ప్రాంతంపై ఆయనకున్న అభిమానం తో గౌరవించినందుకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో విజయవాడ,విశాఖ పట్నం,గుంటూరు తదితర ప్రాంతాలు విడిచి మన ప్రాంతంలోనే పార్టీ బలోపేతానికి రావడం అదృష్టం అన్నారు.నంద్యాలలో మంచి నాయకులు,క్రమశిక్షణ,పట్టుదల నాయకులు ఉన్నారన్నారు.గ్రామాల్లో రాత్రి,పగలు అనే బేదం లేకుండా విస్తృత ప్రచారాలు చేయాలన్నారు.అభిరుచి మధు కార్యకర్తలకు అండ,గుండె అని చెప్పడంతో కార్యకర్తల చప్పట్లతో మారు మారిపోయింది.

## ఇది ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం.

**టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
నంద్యాల టౌన్ 6 వ వార్డు నందు వార్డు ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొనడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 6 వార్డ్ లో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు ,వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె భీమశంకర్, మౌలాలి భాష, చిన్నపురెడ్డి, మహబూబ్లా, సుంకన్న, జగదీష్, పల్లె రవితేజ, కామిని మల్లికార్జున , గోవింద నాయుడు, ఉప్పరి సురేష్ కుమార్, కృపాకర్, బద్రి శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## యాంటిబయాటిక్స్ మాత్రలను

# సొంతంగా వాడరాదు.

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 28:** యాంటిబయాటిక్ మాత్రల పై ప్రజల్లో అవగాహన పెంచడం, యాంటి బయాటిక్స్ ను సక్రమంగా వినియోగించుకొనేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని వైద్యనిపుణుల అనుమతి లేనిది యాంటిబయాటిక్స్ మాత్రలు సొంతంగా వాడరాదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

యాంటీ బయాటిక్స్ ను విచ్చలవిడిగా వాడడం తగ్గించాలని డబ్ల్యుహెచ్ వో నిర్ణయించింది. యాంటి బయాటిక్ లు ఎక్కువగా వాడడం వల్ల కలుగుతున్న పరిణామాలపై ప్రజల్లో అవగాహన కలిగించడమే ముఖ్య ఉద్దేశం.యాంటిబయాటిక్స్ని కనుక్కోవడం ప్రపంచ చరిత్రలో ఒక అద్భుతం. అవి లేని రోజుల్లో చిన్నపాటి జబ్బులు కూడా ప్రాణాంతకంగా మారేవి కానీ అవే యాంటిబయాటిక్స్ని ఇప్పుడు విచ్చలవిడిగా వాడటం ఆందోళన కలిగించే విషయం. అలాంటి వాడకం వల్ల శరీరంలో నానా రకాల సైడ్ ఎఫెక్ట్స్ రావడం మాట అటుంచితే, అవసరమైనప్పుడు అసలు ఏ మందులు పనిచేయని పరిస్థితి వస్తుంది. దీనినే అని పిలుస్తున్నారు. కాస్త విశ్రాంతి, మరికాస్త ఉపశమనంతో తగ్గిపోయే చిన్నపాటి సమస్యలకు కూడా యాంటిబయాటిక్స్ను వాడుతుంటారు. యాంటిబయాటిక్స్ను విచ్చలవిడిగా వాడటం శరీరానికి హానికరం అంటున్నారు నిపుణులు. యాంటిబయాటిక్స్ వాడకాన్ని అదుపు చేయాలని అటు ప్రభుత్వాలు, ఇటు వైద్య సంస్థలు హెచ్చరిస్తున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అందుకనే ఏ మందులనైనా వైద్యనిపుణుల సలహా, సూచనల ప్రకారమే వాడాలని అలా కాకుండ ఇష్టం వచ్చినట్టు వైద్యనిపుణులను సంప్రదించకుండా మాత్రలు వాడినచో భవిష్యత్తులో చిన్నపాటి రోగాలు కూడా ప్రాణాంతక సమస్యలుగా మారే ప్రమాదం ఉన్నది కావున జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 28:**
జిల్లాలోని అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా బాధితుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే



విధంగా స్పష్టంగా ఇవ్వాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1.గోస్పాడు మండలం, రాయపాడు గ్రామానికి చెందిన జి. రవికుమార్... రాయపాడు పొలిమేరలోని సర్వేనెంబర్ 139/2, లో 0.79 సెంట్ల భూమి నా పేరు మీద ఉంది. ఈ భూమిని రీ సర్వే చేసినప్పుడు 0.25 సెంట్లు తక్కువగా చూపించడం జరిగింది. కావున తమరు దయతో నా భూమిని తిరిగి రీ సర్వే చేయించి ఈ భూమికి సంబంధించి పాస్ బుక్కులు మంజూరు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2. డోన్ కు చెందిన ఎస్.గంగిరెడ్డి.. పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న 4/149-100 నా ఇంటికి పన్ను చెల్లించడం జరిగింది. ఈ ఇంటికి సంబంధించిన పన్ను రసీదులు నాకు ఇవ్వలేదు. దయచేసి నా ఇంటి పన్ను రసీదును ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3. రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామానికి చెందిన... మైమున్ మాది చాలా పేదకుటుంబము మేము ఉండడానికి ఇల్లు లేదు ప్రస్తుతం బాడుగ ఇంటిలో ఉంటున్నాము దయచేసి మాకు ఇంటి స్థలం మంజూరు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై 233 దరఖాస్తులను అర్జీదారులు కలెక్టర్ కు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల/నూర్ బాష్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం పై హర్షం.

**మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన నంద్యాల దూదేకుల సంఘం నాయకులు.**
**దూదేకుల సంఘం సేవా కార్యక్రమాల కోసం స్థలం కేటాయించాలని మంత్రి ఫరూక్ కి విజ్ఞప్తి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 27వ క్యాబినెట్ మీటింగ్ లో నూర్ భాషా/దూదేకుల వారికి ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ఈ విషయంలో తీవ్ర కృషి చేసిన తీవ్ర కృషి చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షుడు వాసవి దస్తగిరి,నంద్యాల దూదేకుల సంఘం పట్టణ అధ్యక్షుడు కంకర సేక్షావలి ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్యాబినెట్ సమావేశంలో దూదేకుల వారికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై నిర్ణయం జరగడం చాలా సంతోషదగ్గ విషయమని, గౌరవ మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ మంత్రి అయిన వెంటనే తన శాఖ సమీక్షలో అప్పట్లోనే ముఖ్యమంత్రి కి దూదేకుల వారికి ఫెడరేషన్ కాకుండా బీసీ కులాలకు అనుబంధం కాకుండా ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంటే బాగుంటుందని ఆ విషయమై దూదేకుల కుల పెద్దలు తనకు అన్ని విధాలుగా వివరించారని




తెలియజేశారని, దానినే నేడు క్యాబినెట్లో ఆమోదించ ఆమోదింప చేయడం చాలా సంతోషకరమైన విషయమని ముఖ్యమంత్రి కి మైనార్టీ శాఖ మంత్రివర్యులకు రాష్ట్ర దూదేకుల ప్రజానీకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.అలాగే నంద్యాల జిల్లా దూదేకుల సంఘం ఆధ్వర్యంలో నిరుపేద మైనార్టీలకు దూదేకుల వారికి సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున వక్ఫ్ బోర్డు పరిధిలోని స్థలం కేటాయిస్తే సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని మంత్రి కి మెమొరండం అందజేయడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దూదేకుల వారు సమాజంలో వెనుకబడిన అందరికీ సేవ చేస్తున్నారని దాదాపు 30 ఏళ్లుగా ఎంతో విలువైన సేవలు చేస్తున్నారని కచ్చితంగా సహకరిస్తామని తెలిపారు.రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల మాట్లాడుతూ దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు పలుమార్లు రాష్ట్ర సచివాలయంలో అధికారుల దృష్టికి మైనార్టీ శాఖ మాత్యులు ఫారుక్ దృష్టికి దూదేకుల కులస్తుల సమస్యల గురించి అలాగే ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ గురించి పలుమార్లు విన్నవించగా మైనార్టీ శాఖ మాత్యులు క్యాబినెట్లో ఈ అంశాన్ని చేర్చడంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆమోదించడము చాలా సంతోషకరమని సమస్త దూదేకుల ప్రజానీకం ముఖ్యమంత్రి గారికి గౌరవ మంత్రివర్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఆనందంతో హర్షం వ్యక్తం జేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి కోశాధికారి హుస్సేనప్ప పట్టణ అధ్యక్షుడు శక్షావలి, ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, కోశాధికారి సోమశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిద్దె ఉసేని గోస్పాడు హుసేని , మాజీ ఎంపిటిసి కోస్పాడు ఉసేని అద్వకేట్ కాజా డిజిటల్ దస్తగిరి , ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలు, యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరి, దహిత హుసేని, ఏబీవీపీ మాజీ నాయకుడు చిన్న, డివైఎఫ్ఐ మాజీ నాయకుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా “నాగుల చవితి” వేడుకలు.

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు..!





**ఆంధ్ర ప్రగతి పాణ్యం కొత్తూరు జులై 28.**
పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున నాగుల చవితిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. గ్రామ ప్రజలతో పాటు చాలా మంది సుదూర ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పుట్టలలో పాలు పోసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉపవాసాలు ఉండి తమ భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే స్వామి వారికి ఇష్టమైన నువ్వులతో చేసిన చిమ్మిలి ఉండతోపాటు బెల్లం, పెసరపప్పు, చలివిడి నైవేద్యంగా సమర్పించారు. అలాగే భక్తుల రద్దీ రీత్యా విచ్చేసిన భక్తాదులందరికి కూడా స్వామి వారి దర్శనభాగ్యం కల్పిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రామక్రిష్ణ మరియు ఆలయ సిబ్బంది భక్తులకు మంచి నీరు మరియు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనం వసతిని దేవస్థానం అన్నదాన సత్రంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగుల చవితి, నాగుల పంచమిని పురస్కరించుకొని మాట్లాడుతూ “లిపాహి పాహి సర్పరూప నాగదేవ దయామయసత్సంతాన సంపత్తిం దేహిమే శంకర ప్రియ !

అనంతాది మహానాగ రూపాయ వరదాయచతుభ్యం నమామి భుజగేంద్ర సౌభాగ్యం దేహిమే సదా! అంటూ నాగరాజును స్తుతిస్తూ...నాగులచవితి రోజున పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని విశ్వాసం. ఇంకా కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారు నాగులచవితి రోజున, వచ్చే షష్ఠీ, చతుర్దశిలలో వచ్చే మంగళవారము నాడుగాని, చతుర్దశి బుధవారం కలిసివచ్చే రోజుకాని ఉపవాసముండి, పై మంత్రమును పఠించాలి. అనంతరం ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజ చేసి, చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు మున్నగునవి నివేదన చేయాలి. ఇలా స్త్రీలు నాగుల చవితినాడు నాగరాజుకు పూజ చేస్తే శుభప్రదమైన సుఖ సంతానము, అదే కన్నెపిల్లలు ఆరాధిస్తే మంచి భర్త లభించునని విశ్వాసము. సౌభాగ్యానికి, సంతాన ప్రాప్తికి సర్పపూజ చేయడం అనాది కాలం నుంచి వస్తోంది. అలాగే నాగుల చవితి రోజున నాగేంద్రునిని శివభావముతో అర్చిస్తే సర్వరోగాలు పటాపంచలై సౌభాగ్యవంతులవుతారు. నాగుల చవితి రోజున సర్పపూజ చేసే వారి వంశం తామరతంపరగా వర్ధిల్లుతుందని పురోహితులు చెబుతున్నారు.

# న్యూ గెలాక్సీ సానిటరీ వేర్ షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా 28:**
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు మాజీ కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ బెండకాయల ఇస్మాయిల్ గారి కుమారుల ఆధ్వర్యంలో ఏర్పాటైన న్యూ గెలాక్సీ సానిటరీ వేర్ షాప్ ను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ గారు, టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్



మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నంద్యాల పట్టణానికి అనుగుణంగా ఆధునిక ప్లంబింగ్ పరికరాలు మరియు సదుపాయాలతో కూడిన ఈ షాప్ ప్రారంభం శుభపరిణామని, ప్లంబింగ్ రంగంలో నూతన ఆవిష్కరణలు నంద్యాలకు తీసుకొచ్చేలా ప్రయత్నించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్ననని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెరా కంపెనీ ప్రతినిధులు, నేషనల్ విద్యాసంస్థల అధినేత డా. ఇంతియాజ్ అహ్మద్, నంద్యాల ప్లంబర్ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 86 ఫిర్యాదులు.

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 28:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు.



ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. 1). నంద్యాల జిల్లా చిన్న భోదనం గ్రామం చాగలమర్రి మండలం కు చెందిన దావీదు గారికి మేము ముగ్గురం సంతానం నాకు తెలియకుండా నాకు రావలసిన భూమిని మా తమ్ముడు రెవెన్యూ రికార్డు నందు ఎక్కించుకొని పట్టాదారు పాస్ పుస్తకం పొందాలని సదరు భూమిని వేరే వ్యక్తికి కౌలుకిచ్చి నన్ను పొలంలోకి వెళ్లకుండా చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని చిన్న బోధనం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2). నా పేరు రవికుమార్ నేను డ్రైవర్ గా పనిచేయుచున్నాను. నాకు ఏపీ 21 ఏ క్యూ 7070 నంబర్ గల కారు ఉంది. నంద్యాల పట్టణంలోని చామకాల్వ వద్ద ఉన్న ట్రావెల్ ఆఫీస్ లో చెన్నకేశవులు అనే వ్యక్తి పరిచయం కావడం జరిగింది. నేను నీ కారు కొంటాను అని ట్రైల్ రన్ చేస్తాను అని కారు తీసుకుని వెళ్లి ఇప్పటివరకు కారు ఇవ్వకుండా ఉన్నాడు. నాయందు దయ ఉంచి నాకు కారు తిరిగి ఇప్పించి నాకు న్యాయం చెయ్యండని రవికుమార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# నంద్యాల జిల్లాకు 650 టన్నుల యూరియా విడుదల.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 28:**
నంద్యాల జిల్లాకు 650 టన్నుల యూరియా సోమవారం విడుదల అయినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ యూరియాకు సంబంధించి సగభాగం ప్రైవేటు డీలర్లకు పోను మిగతా సగభాగం జిల్లాలోని వివిధ రైతు సేవా కేంద్రాలకు అందజేయును తెలుస్తుంది. ప్రస్తుతం ఈ నిల్వలను గోదాముల్లో ఉంచినట్లు సమాచారం. నంద్యాల జిల్లాలో 100కు పైగా రైతు సేవ కేంద్రాలు ఉన్నట్లు సమాచారం. ప్రైవేటు వర్తక వ్యాపారులకు 350 టన్నులు పోను మిగిలిన 350 టన్నులు జిల్లాలో 100కు పైనే ఉన్న రైతు సేవా కేంద్రాలకు తరలించి వాటి ద్వారా రైతులకు అందజేయాల్సి ఉంటుంది. ఒక గ్రామానికి కనీసం ఒక లారీ యూరియా అందే పరిస్థితి లేదు అని రైతులు వాపోతున్నారు. గత మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి పదివేల టన్నులు అనగా 2 లక్షల బస్తాలు యూరియా జిల్లాలో నిలువలు ఉన్నాయని అవి ఏమయ్యాయి అని పై అధికారులు క్రింది స్థాయి సిబ్బందిని వేధిస్తున్నట్లు తెలుస్తుంది. నేడు వాటిని ఎలాగోలాగా మార్పులు చేర్పులు చేసి సవరించే ఏర్పాట్లు ఉన్నతాధికారులు




చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటికి సంబంధించి ప్రస్తుతం ఈ సీజన్లోకి మార్చి , లేదా ఏదైనా సాంకేతిక సమస్యగా మార్చి తమ పబ్బం గడుపుకోడంతో పాటు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎత్తులకు పైత్తులు వేస్తూ క్రింది స్థాయి సిబ్బందిని బలి పశువులను చేయాలని చూస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రైతు సేవా కేంద్రాల్లో అధికారులు బదిలీల కారణంగా మార్పులు చేర్పులు జరగడం వల్ల యూరియా విడుదల పంపిణీ, సాంకేతిక సమస్య తలెత్తడంతో పాటు జిల్లా ఉన్నతాధికార పర్యవేక్షణ లోపల కారణంగా యూరియా కొరత వేధిస్తున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం కూడా యూరియా వాడకం తగ్గించడంతోపాటు నానో యూరియా, డిఎపి పై దృష్టి సారించడం తక్కువ మొత్తంలో కేంద్రం యూరియా, డి ఏ పి విడుదల చేయడం కూడా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ప్రైవేటు డీలర్లతోపాటు, అధికార వర్గాల వాదనంగా వినవస్తున్నాయి. చివరకు రైతులు బలి పశువులుగా మారుతున్నారన్నది నిర్వివాదా అంశంగా మారినట్లు తెలుస్తుంది. మార్చి, ఏప్రిల్ నెలలో యూరియా ఎంత వాడారు ఎంత నిల్వలు ఉన్నాయి అనేది నేటికీ అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం, అవగాహన లోప కారణంగా రసాయనిక ఎరువుల నిలువలు మరియు కొరతలు లోపించాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అందువల్లనే రైతులు రసాయన ఎరువులకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

# ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

### వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

### అబద్దాల రాతలపై చర్యలు తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక

**అమరావతి, జులై 28ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి



నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-థస్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం



**నల్గొండజులై 28ఆంధ్ర ప్రగతి:** ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ-ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

## అధికారంలో ఉన్నప్పుడే జాగ్రత్తలు అవసరం

**న్యూఢిల్లీజులై 28ఆంధ్ర ప్రగతి** అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్ధిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ



పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

# గిల్ ప్రత్యర్థికి స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తే బాగుండేది



**• బెన్ స్టోక్స్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సునీల్ గావస్కర్**

మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి టెస్ట్ తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వారికే తగిలాయని గుర్తు చేశారు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని భారత్ సారథికి సూచించారు. అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని, టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడారు'నాకు ఇది చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై నేను చాలా గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. అయితే నేను ఇక్కడ నేను ఇంగ్లాండ్ జట్టును చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. బర్మింగ్ హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌కు భారత జట్టు 600ం టార్గెట్‌ను ఇచ్చింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా భయపడిందని అంటూ ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370ం లక్ష్యాన్ని కొట్టిన జోష్‌లో ఎంతైనా కొడతామని ఇంగ్లాండ్ ప్రగల్భాలు పలికింది. కానీ రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ కూడా ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇచ్చి ఉంటే బాగుండేదని సునీల్ గావస్కర్ అన్నారు. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేదని సూచించారు. అప్పుడు స్టోక్స్‌కు కొన్ని ప్రశ్నలు సంధించమని గిల్‌కు చెప్పేవాడినని అన్నారు. 'నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా కనీసం బెన్ స్టోక్స్ సెంచరీ తర్వాతనైనా డిక్లేర్డ్ చేయొచ్చుగా అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా' అనే ప్రశ్నలు అడిగించేవాడిని అన్ని తెలిపారు. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోలేదని, అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి అని చెప్పారు. కానీ, తాను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినేని తెలిపారు. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతానని గావస్కర్ వ్యాఖ్యానించారు.

### ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా

# దివ్య దేశ్‌ముఖ్

## ఫైనల్లో కోనేరు హంపి ఓటమి



ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించ డానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందు కుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపి యన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దివ్య దేశ్‌ముఖ్‌ను విశ్వనాథన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

# మాంచెస్టర్ టెస్టులో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన టీమిండియా




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రెండు రోజుల ముందు భారత జట్టు ఓటమి ఖాయమనిపించింది. సిరీస్ 3-1 అవుతుందని మ్యాచ్ చేజారిపోతున్నట్లు కనిపించింది. కానీ భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అంతా అనుకున్నట్లుగానే చాలా కాలం కిందటి నాటింగ్ హాట్ టెస్టు స్ఫూర్తిని మళ్లీ ప్రదర్శించారు. దాంతో ఓడిపోయే మ్యాచ్‌ను టీమ్ ఇండియా డ్రాగా ముగించింది. నాలుగో టెస్టులో భారత్ ఓటమి గండం గట్టెక్కి సగర్వంగా నిలిచిందంటే ఆ నలుగురే కారణం. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ అర్ధ సెంచరీలతో 358 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ కూడా 46 పరుగులు సాధించాడు. లోయర్ ఆర్డర్ కాస్త పోరాడటంతో భారత్ 300 స్కోర్ చేయగలిగింది.ఓపెనింగ్ బ్యాటర్లు బెన్ డకెట్ 94 పరుగులు, జాక్ క్రాలీ 84 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత జో రూట్ 150 పరుగులు, కెప్టెన్ బెన్ స్టోక్స్ 141 పరుగులతో శతకాలు చేయడంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ అవసరమా అనే స్థితికి చేరుకుంది. ఇంగ్లాండ్ మూడో రోజు, నాలుగోరోజు ఆటలో 669 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 311 పరుగుల ఆధిక్యాన్ని ఇంగ్లాండ్ సాధించింది.నాలుగో రోజు ఆటలో భారత్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. టీమిండియా ఒక్క పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఖాతా తెరవకుండానే క్రిస్ వోక్స్ బౌలింగ్ లో పెవిలియన్ చేరారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అవుట్ కావడంతో భారత్ 311 పరుగుల స్కోరు చేస్తుందా అనిపించింది. ఒకవేళ ఈ స్కోర్ చేసినా రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ చేయడానికి స్కోరు కూడా లేదు. జైస్వాల్, సాయి సుదర్శన్ అవుటయ్యాక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా అడ్డు గోడలా నిలబడ్డారు. మరోవైపు పరుగులు చేస్తూ ఇన్నింగ్స్ నిలబెట్టారు. నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఆధిక్యం కేవలం 137 పరుగులకు పరిమితం చేశారు. ఇంగ్లండ్ గెలవాలంటే చివరి రోజు 8 వికెట్లు తీయాలి. వాస్తవానికి అది పెద్ద విషయం కాదు. కానీ గిల్ సెంచరీ, రాహుల్ 90 స్కోరుతో భారత్ కొంచెం పటిష్టంగా కనిపించింది. అదే ఊపుతో వికెట్లు ఇవ్వకుండా మ్యాచ్ ను డ్రా చేసే దిశగా బ్యాటింగ్ చేశారు. .మ్యాచ్ ఐదవ రోజున కెఎల్ రాహుల్ 90 పరుగులకు అవుట్ అయ్యాడు. తర్వాత సెంచరీ హీరో గిల్ 103 పరుగుల వద్ద ఔటయ్యాడు. గాయంతో ఉన్న పంత్ బదులుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులోకి వచ్చాడు. రవీంద్ర జడేజా, సుందర్ ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ కొనసాగించారు. రవీంద్ర జడేజా 107 పరుగులు, సుందర్ 101 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఓడిపోయే మ్యాచ్ డ్రా చేశారు. మూడో టెస్టులో విజయానికి చేరువైన సమయంలో భారత్ ఆలౌటైంది. ఈసారి అలాంటి తప్పిదాలు చేయకుండా వికెట్లు కాపాడుకుంటూ పరుగులు సాధించారు. వీరి సెంచరీలు అడ్డుకునేందుకు చివర్లో బెన్ స్టోక్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా డ్రా చేసుకోవడానికి జడేజా, సుందర్ నిరాకరించారు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి టెస్టు మ్యాచ్ ను వీక్షించేలా చేశారు.

# పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే...

## టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లా డకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.




# సెహ్వాగ్‌ను అధిగమించి కేఎల్ రాహుల్ కొత్త రికార్డు

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా సెంచరీలతో మెరిశారు. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం నర్వస్ 90స్ కు బలయ్యాడు. దాదాపు 8 ఏళ్ల తర్వాత రాహుల్ టెస్ట్ క్రికెట్‌లో 90 పరుగుల వద్ద ఔటవడం ఇదే తొలిసారి. అయినప్పటికీ, ఈ ఇన్నింగ్స్‌లో అతను చాలా రికార్డులను తన పేరు మీద రాసుకున్నాడు.క్రికెట్‌లో 'నర్వస్ 90స్' అంటే, ఒక బ్యాట్స్‌మెన్ 90 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి, సెంచరీకి చేరువలో ఔటవడాన్ని సూచిస్తుంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్ట్ ఐదవ రోజున, రాహుల్ 90 పరుగుల వద్ద బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. దీనికి ముందు అతను 8 ఏళ్ల క్రితం 90 పరుగుల వద్ద ఔటయ్యాడు. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇది జరిగింది.ఆదివారం కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో తన మూడో సెంచరీని కోల్పోయాడు. అతను మొదటి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో, మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో అతను 511 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం తన కెరీర్‌లో ఇదే మొదటిసారి.కేఎల్ రాహుల్ సేనా దేశాలైన దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించాడు. రాహుల్ ఇప్పుడు ఈ దేశాలలో ఆడిన 48 ఇన్నింగ్స్‌లలో 1782 పరుగులు చేశాడు. ఈ సమయంలో రాహుల్ 6 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు సాధించాడు. సెహ్వాగ్ సేనా దేశాలలో 1574 పరుగులు చేశాడు.శుభ్‌మన్ గిల్‌తో కలిసి కేఎల్ రాహుల్ మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో వారు 417 బంతులు ఎదుర్కొన్నారు. ఇంగ్లాండ్‌లో ఒక భాగస్వామ్యంలో అత్యధిక బంతులు ఎదుర్కొన్న రికార్డు ఇది. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్, సంజయ్ మంజ్రేకర్‌ల పేరు మీద ఉంది. వారు 2002లో లీడ్స్ టెస్ట్‌లో 405 బంతులు ఎదుర్కొని 170 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇది కాకుండా శుభ్‌మన్ గిల్, రాహుల్ కలిసి మరో కొత్త రికార్డును సృష్టించారు. ఈ సిరీస్‌లో ఇద్దరూ 500 కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది రెండోసారి. దీనికి ముందు 54 ఏళ్ల క్రితం సునీల్ గవాస్కర్(774 పరుగులు), దిలీప్ సర్దేశాయ్(642 పరుగులు) వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఈ ఘనత సాధించారు.



# మహిళా అభిమాని ఇచ్చిన

## రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగిచ్చిన సంజయ్ దత్!

బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ తన అభిమాని ఒకరు ఇచ్చిన రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగి ఇచ్చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు గతంలో ఒక అభిమాని ఇచ్చిన పదుల కోట్ల ఆస్తిని వారి కుటుంబానికి తిరిగి ఇచ్చానని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇది ఏడేళ్ల క్రితం జరిగింది.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న నిషా పటేల్ అనే అభిమాని అప్పట్లో తన ఎస్టేట్ మొత్తాన్ని సంజయ్ దత్ పేరు మీద రాశారు. ఆమె మరణించిన తర్వాత తన సంపద సంజయ్ దత్‌కు దక్కేలా వీలునామా రాశారు. సంజయ్ దత్‌కు అందేలా చూడాలని బ్యాంకులకు కూడా ఆమె సూచించినట్లు వార్తలు వచ్చాయి.ఈ విషయంపై సంజయ్ దత్ మాట్లాడుతూ, ఆ ఆస్తిని ఆమె కుటుంబ సభ్యులకే ఇచ్చేశానని ఇంటర్వ్యూలో చెప్పారు.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.




# వినాయక చవితికి 'పెద్ది' నుంచి ఫస్ట్ సాంగ్..?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీలో చెర్రీ 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఇక, ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ మాసీవ్ గెటప్ కూడా సరికొత్తగా ఉండటం సినిమాపై ఆసక్తిని పెంచింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న'పెద్ది' నుంచి త్వరలోనే ఫస్ట్ విడుదల కానుందని సమాచారం. వినాయక చవితి సందర్భంగా వచ్చే నెల 25న ఫస్ట్ సాంగ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫస్ట్ షాట్ పేరుతో విడుదలైన మూవీ గ్లింప్స్ 'పెద్ది'పై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లింది. ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో రూపొందుతున్న పాటలు పూనకాలు తెప్పించడం ఖాయమని అభిమానులు ధీమాగా ఉన్నారు. కాగా, ఈ మూవీలో చరణ్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ నటిస్తుండగా.. వచ్చే ఏడాది రామ్‌చరణ్ బర్త్‌డే సందర్భంగా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం




ఒకప్పుడు హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన తర్వాత పెద్దగా కనిపించే వారు కాదు, నాలుగు పదుల వయసులో ఆంటీ పాత్రలు, అయిదు పదుల వయసులో అమ్మమ్మ పాత్రలు పోషించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఈతరం హీరోయిన్స్ అలా కాదు. ప్రస్తుతం ఉన్న సీనియర్ స్టార్స్ హీరోయిన్స్ లో చాలా మంది అయిదు పదుల వయసులో ఉన్నప్పటికీ ఇండస్ట్రీలో బిజీగా హీరోయిన్ వేశాలు వేస్తున్నారు. హీరోయిన్ కాకున్నా కనీసం క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటున్నారు. సోషల్ మీడియాలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ అందం గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. అందులో ప్రధానంగా టబు పేరు ఉంటుంది అనడంలో సందేహం లేదు. సీనియర్ హీరోయిన్ టబు అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది. అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది. ఈమె అందం ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ప్రతి ఫోటోకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. టబు గురించి పెద్దగా తెలియని వారు, ఆమె పాత సినిమాలు చూడని వారిని ఆమె ఫోటోలు చూపించి వయసు ఎంత అంటే ఠక్కున చెప్పడం కష్టమే. ఎక్కువ శాతం మంది ముప్పై నుంచి నలభై మధ్య వయసు ఉంటుందేమో అని అంటారు. ఎక్కువ శాతం మంది మూడు పదుల వయసు లోపు ఉండే అవకాశం ఉందని అంటారు. అంతే కానీ ఈమె అయిదు పదుల వయసు అని ఏ ఒక్కరూ ఖచ్చితంగా అనరు అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి టబు సోషల్ మీడియాలో షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టబు ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోలు మరోసారి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారు.. రకుల్ ప్రీత్ సింగ్

సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్లు చేసే వారిపై నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారని, ఇతరులను బాధపెట్టడం తప్ప వారికి పనేమీ లేదని విమర్శించారు. 'పనీపాట లేకపోవడం, ఫ్రీ డేటా కారణంగా కొంతమంది సోషల్ మీడియాలో నెగెటివిటీని వ్యాపింపజేస్తున్నారు. ఇతరులపై కామెంట్లు పెడుతూ సంతోషిస్తున్నారు. సెలెబ్రెటీల వ్యక్తిగత జీవితాలపై దుష్ప్రచారం చేయడం, వారిని వ్యక్తిగతంగా బాధపెట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. వారికి ఇంతకంటే వేరే పనేమీ లేకుండా పోయింది. మన దేశంలో పనికిమాలిన వాళ్ళు ఎక్కువయ్యారు' అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా పోస్ట్ పెట్టారు.

ప్రస్తుతం ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంతమంది రకుల్ కు మద్దతుగా కామెంట్లు పెడుతుండగా మరికొందరు మాత్రం విమర్శిస్తున్నారు. కాగా, టాలీవుడ్ లో ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన రకుల్ ప్రీత్ సింగ్ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. ఇటీవల రకుల్ నటించిన 'మేరే హస్బెండ్ కి బివి' చిత్రం విడుదలైంది. ఈ సందర్భంగా రకుల్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటోంది. తనను ట్రోల్ చేస్తున్న వారికి కౌంటర్లు ఇస్తూ బిజీబిజీగా గడుపుతోంది.



# వివిఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షఫ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

